రేపు సైకిల్ రేస్ పోటీలు

హాజీపూర్, జనవరి 11 : హాజీపూర్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల శనివారం మండల స్థాయి సైకిల్ రేస్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. జాతీయ రహదారి 63 పక్కనే ఉన్న బుగ్గ గట్టు సమీపంలోని కపిల వెంచర్ ఎదురుగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అండర్ 17 విభాగంలో 8వ, 9వ తరగతి విద్యార్థులు, అండర్ 14 విభాగంలో 7వ, 8వ తరగతి విద్యార్థులు, అండర్ 12 విభాగంలో 5వ, 6వ తరగతి విద్యార్థులు, అండర్ 10 విభాగంలో 3వ, 4వ తరగతి విద్యార్థులు, అండర్ 8 విభాగంలో 1వ, 2వ తరగతి విద్యార్థులు పాల్గొనాలని తెలిపారు. పోటీలో పాల్గొనే వారు సైకిల్‌తో పాటు ఆధార్ కార్డు తెచ్చుకోవాలని సూచించారు. శనివారం ఉదయం 10 గంటల లోపు తమ పేర్లను సెల్ నంబర్ 9908074636 లో పేర్లు నమోదు చేసుకోవాలని, ఎలాంటి రుసుము లేదని తెలిపారు.

ఆదర్శ పాఠశాలలో విచారణ

దండేపల్లి, జనవరి11: దండేపల్లి మండలంలోని లింగాపూర్ ఆదర్శ పాఠశాలను విద్యాశాఖ మోడల్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ సరోజిని దేవి గురువారం సందర్శించారు. పాఠశాలలో జరుగుతున్న పరిణామాలపై ప్రిన్సిపాల్ అనీలాను అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్–సిబ్బంది మధ్య తరుచూ వివాదాలు చోటుచేసుకోవడంపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలని, ఉత్తమ ఫలితాల దిశగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

పాఠశాలలో తరచూ వివాదాలు..!

లింగాపూర్ ఆదర్శ పాఠశాల తరుచూ వివాదాలతో సతమతమవుతుంది. పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది మధ్య సమన్వయం లోపించడంతో రెండేళ్ల నుంచి పాఠశాలలో తరచూ వివాదాలు తలెత్తుతున్నాయి. తాజాగా ఇంకు వివాదం..పాఠశాల హాజరు రిజిస్టర్‌లో ప్రిన్సిపాల్ వేసుకున్న లీవ్‌లను దిద్దుబాటు చేశారని, ఈ విషయంలో పాఠశాల సిబ్బంది ఆరోపిస్తూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. సిబ్బంది ఫిర్యాదు చేసిన అనంతరం రిజిస్టర్‌లో ఇంకుతో నిండిపోయింది. ఇంకు ఎలా పడిందనే విషయాన్ని తెలుసుకునేందుకు పాఠశాలలో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయకపోవడంతో పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ విషయమై ప్రిన్సిపాల్ అనిలా మాట్లాడుతూ విధుల్లో కఠినంగా వ్యవహరించడంతోనే తనపై తరుచూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. రిజిస్టర్‌లో ఇంకు ఎలా పడిందో తెలియదని, లీవ్‌లను దిద్దుబాటు చేశారనేది అవాస్తవమని తెలిపారు. ఈ విషయంపై ఎంఈవో రవీందర్‌ను వివరాలు అడుగగా అటెండెన్స్ రిజిస్టర్‌లో ఇంకు పడిన విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించినట్లు తెలిపారు.

ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

దండేపల్లి, జనవరి11: చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ఓ వరమని దండేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ సమన్వయకర్త బీసగోని శంకర్‌గౌడ్ అన్నారు.గురువారం ఐదుగురు విద్యార్థులు ఓపెన్ స్కూల్‌లో ప్రవేశం పొందారు. ఈ కార్యక్రమంలో సహాయ సమన్వయకర్త సంఘర్ష్ రాజేశ్వర్‌రావు, సీఆర్పీ గరిగె నర్సయ్య ఉన్నారు.

బదిలీపై వెళ్లిన హెచ్ఎంకు సన్మానం

కాసిపేట, జనవరి 11 : కాసిపేట మండలం ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎంగా పని చేసి దేవాపూర్‌కు బదిలీపై వెళ్లిన రాథోడ్ రమేశ్‌కు ఎంఈవో వాసాల ప్రభాకర్, హెచ్ఎంలు వెంకటేశ్వర స్వామి, సాంబమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలతో శాలువాలతో సత్కరించి జ్ఞాపకలు అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాథోడ్ రమేశ్ హెచ్ఎంగా ముత్యంపల్లిలో చేసిన సేవలను విద్యార్థులు, ఉపాధ్యాయులు కొనియాడారు. ఎంఈవో వాసాల ప్రభాకర్, నూతన హెచ్ఎం వెంకటేశ్వరస్వామిని సైతం శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంఈవో వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యోగుల్లో బదిలీలు సహజమని, ఎక్కడ పని చేసినా కష్టపడి అందరికి సేవ చేసిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం సాంబమూర్తి, ఉపాధ్యాయులు పుష్పలత, బండ శాంకరి, పల్లె కృష్ణగోపాల్‌రావు, జ్యోతి, మాధవీలత, అర్చన, విద్యార్థులున్నారు.

దండేపల్లి : సంక్రాంతి వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

కోటపల్లి : మోడల్ స్కూల్‌లో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

మంచిర్యాలఅర్బన్ : ఆల్ఫోర్స్ పాఠశాలలో..

ముందస్తు సంక్రాంతి వేడుకలు

- పాఠశాలల్లో ముగ్గుల పోటీలు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

బెల్లంపల్లి : సెలవులు రావడంతో స్వగ్రామాలకు వెళ్తున్న వసతి గృహ విద్యార్థినులు

బెల్లంపల్లి, జనవరి 11: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని బెల్లంపల్లిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. గురువారం విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గాలిపటాలు తయారు చేసి ఎగురవేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

బడులకు సెలవులు..ఇండ్లకు విద్యార్థులు..

సంక్రాంతిని పురస్కరించుకుని ప్రభుత్వం విద్యా సంస్థలకు 6 రోజుల పాటు సెలవులు ప్రకటించడంతో గురువారం నుంచే వసతి గృహ విద్యార్థులు తమ స్వగృహాలకు వెళ్లడానికి సంసిద్ధమయ్యారు. తల్లిదండ్రులు వచ్చి వారిని తీసుకెళ్లారు.

దోనబండ గ్రామంలో..

హాజీపూర్, జనవరి 11 : మండలంలోని దొనబండ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులు ముందస్తు సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు గాలి పటాలను ఎగురవేసి, భోగి మంటల వేసి సంబురాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో హెచ్ఎం హన్మాండ్లు, ఉపాధ్యాయులున్నారు.

తాళ్లపేట పాఠశాలలో..

దండేపల్లి, జనవరి 11 : తాళ్లపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆవరణలో భోగి మంట వేసి ఆనందోత్సాహాలతో పిల్లలు కేరింతలు కొడుతూ ప్రదర్శించారు. హరిదాసు, గంగిరెద్దుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ముగ్గులు, గొబ్బెమ్మలు, సంప్రదాయ దుస్తులతో సంబురాలు నిర్వహించారు. గాలిపటాలు ఎగురవేసి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుదర్శన్, ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

ఆల్ఫోర్స్ పాఠశాలలో..

హాజీపూర్ : భోగి మంటలు వేసి వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులుల

మంచిర్యాల అర్బన్, జనవరి 11 : పట్టణంలోని ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను వేడుకల్లో భాగంగా అందంగా అలంకరించి, విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో వచ్చి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్రవంతి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్జీ హెచ్‌వీ పాఠశాలలో..

విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వరూపా, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లిలో..

కోటపల్లి, జనవరి 11 : కోటపల్లి మోడల్ స్కూల్‌లో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి బహుమతులను ప్రదానం చేశారు. బావనపల్లి పాఠశాలలో హెచ్ఎం బొలిశెట్టి బుచ్చన్న ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.

మోడల్ స్కూల్‌లో ముగ్గుల పోటీలు

కాసిపేట, జనవరి 11 : కాసిపేటలోని మోడల్ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయినులు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అందె నాగ మల్లయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నెన్నెల, జనవరి 11 : మండల కేంద్రంలోని లోటస్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో కరస్పాండెంట్ మద్దర్ల శ్రీనివాస్, ప్రిన్సిపాల్ కొండపర్తి వెంకటేశ్, ఉపాధ్యాయులు మౌనిక, వనిత, సుమ, జ్యోతిర్మయి, గౌతమి, అఖిల, నవ్య, దుర్గా భవానీ, విద్యార్థులు తదితరులున్నారు.

కన్నెపల్లి, జనవరి 11 : కన్నెపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రధానోపాధ్యాయుడు రమేశ్, ఉపాధ్యాయులు శ్రీరాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

మంచిర్యాల మున్సిపాలిటీలో నెగ్గిన 'అవిశ్వాసం'

మంచిర్యాలటౌన్, జనవరి 11: మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, వైస్‌చైర్మన్ గాజుల ముఖేశ్‌గౌడ్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. 27 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు చైర్మన్, వైస్ చైర్మన్‌లపై గత నెల 15న అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. గురువారం అవిశ్వాస తీర్మాణంపై సమావేశాన్ని నిర్వహించారు. మంచిర్యాల ఆర్డీవో, ప్రిసైడింగ్ అధికారి వీ రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో 27 మంది కౌన్సిలర్లు పాల్గొని అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా చేతులు లేపి మద్దతు పలికారు. దీంతో మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గినట్లు అధికారులు ప్రకటించారు. బీఆర్ఎస్ కౌన్సిలర్లు తొమ్మిది మంది గైర్హాజరయ్యారు. అవిశ్వాసం వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందిస్తామని, అనంతరం ఎన్నిక తేదీలను జిల్లా కలెక్టర్ ప్రకటిస్తారని ఆర్డీవో తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మారుతీప్రసాద్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్బెపల్లిలో చోరీ

హాజీపూర్, జనవరి 11 : మండలంలోని సబ్బెపల్లి గ్రామంలోని గుండ ఐలయ్య ఇంట్లో 70 వేల నగదు, తులం బంగారు గొలుసుతో పాటు 18 తులాల వెండి దొంగిలించినట్లు ఎస్ఐ నరేశ్‌కుమార్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం సబ్బెపల్లి గ్రామానికి చెందిన ఐలయ్య ఇంటికి తాళం వేసి ఉదయం భార్య లక్ష్మితో కలిసి పొలం పనులకు వెళ్లారన్నారు. సాయంత్రం ఇంటికి వచ్చే సరికి తాళం పగులకొట్టి ఉంది. ఇంట్లో ఉన్న నగదు, బంగారం, వెండి పట్టగొలుసులు కనిపించక పోవడంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హైమన్ డార్ఫ్ వర్ధంతి

కాసిపేట, జనవరి 11 : కాసిపేట మండలంలోని నాయకపుగూడ గ్రామంలో ఆదివాసీ నాయక్‌పోడ్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివాపీల ఆత్మబంధువు మానవ పరిమాణ క్రమ పరిశోధనా శాస్త్రవేత్త ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ 37వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయక్‌పోడ్ సేవా సంఘం రాష్ట్ర నాయకులు కొమ్ముల బాపు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కొమ్ముల రజిత, ఉపాధ్యాయురాల నవీన, కొమ్ముల సంజీవ్ పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

జెండా ఎగురవేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోషం

భీమ దేవర జెండా పండుగ

కోటపల్లి, జనవరి 11 : కోటపల్లి మండలకేంద్రంలో ఆదివాసీల ఆరాధ్య దైవం భీమదేవర జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు శేగం లస్మయ్య, శేగం చంద్రయ్య, కొమిరెల్లి విజయ్, శేగం శంకర్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నెన్నెలలో..

నెన్నెల, జనవరి 11 : ఆదివాసీ కొలావార్ ఆత్మ గౌరవ జెండాను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోషం గురువారం ఆవిష్కరించారు. కులదైవాలైన భీమన్న, బుర్రి పోచమ్మ, పోతరాజుల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భీమన్న, మండల అధ్యక్షుడు బాపు, మాదారం ఎంపీటీసీ రెబ్బెన యశోద రాంచందర్, అంకుశం సర్పంచ్ రాజమొగిలి, నాయకులు అశోక్, రెడ్డి కిరణ్, సతీశ్, భీంరావు, చీకటి దినకర్, మాణిక్ రావు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల్లో అక్రమాలు జరిగితే సహించేది లేదు

- అడిషనల్ డీఆర్డీవో దత్తారావు

ఉపాధిహామీ ప్రజావేదికలో అధికారులు

లక్షెట్టిపేట, జనవరి 11: ఉపాధిహామీ పనుల్లో అక్రమలు జరిగితే ఎవరినీ సహించేది లేదని జిల్లా అదనపు డీఆర్డీవో దత్తారావు హెచ్చరించారు. లక్షెట్టిపేటలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఉపాధిహామీ పథకంలో భాగంగా 2020–23 మార్చి వరకు జరిగిన పనుల సామాజిక తనిఖీలో భాగంగా ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఆయన ఫీల్డ్ స్థాయిలో ఉన్న సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. రికార్డులను పరిశీలించారు. హన్మంత్‌పల్లి, మిట్టపల్లి, సూరా రం, బలరావుపేట, లక్ష్మీపూర్ గ్రామల పంచాయతీ సెక్రటరీలకు సుమారు 16 వేల రూపాయల జరిమానా విధించారు. పోతపల్లి, హన్మంత్‌పల్లి, రంగపేట, కొత్తూర్, దొడేపల్లి, తిమ్మాపూర్, లక్ష్మిపూర్ గ్రామాల టెక్నీకల్ అసిస్టెంట్ల నుంచి సుమారు 19,513 రూపాయలను రీకవరి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అన్నుంమంగ, జడ్పీటీసీ ముత్తె సత్తయ్య, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, సిబ్బంది సురేశ్, కిరణ్, శివరాం, నరేందర్, సాయిలు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న యాదవ సంఘం నాయకులు

మందమర్రి, జనవరి 11: అఖిల భారత యాదవ మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం మందమర్రి పట్టణంలోని ఇందు గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కుమారస్వామి, జన్నారం మండల అధ్యక్షుడు మల్లేశ్ యాదవ్, లక్షెట్టిపేట అధ్యక్షుడు గాజనవేణి సత్తన్న యాదవ్, దండేపల్లి మండల అధ్యక్షుడు అల్లం సత్తన్న యాదవ్, మందమర్రి మండల అధ్యక్షుడు జక్కుల రాజన్న యాదవ్, నాయకులు బైరి లక్ష్మణ్ యాదవ్, బండి రవి యాదవ్, గడ్డం స్వామి యాదవ్, వేల్పుల రాజేశం, బోయిని మల్లేశ్, రాంపెల్లి శ్రీను, నరేందర్, కృష్ణమురళి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సహజం

అరవింద్‌ను సన్మానిస్తున్న దవాఖాన సిబ్బంది

లక్షెట్టిపేట, జనవరి 11: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికీ ఉద్యోగ విరమణ అనేది సహజమని మంచిర్యాల డీసీహెచ్ఎస్ అరవింద్ సిబ్బందికి సూచించారు. లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానలో ఉద్యోగ విరమణ సందర్భంగా గురువారం వైద్యులతో పాటు సిబ్బంది డీసీహెచ్ఎస్‌ను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో తనకు సహకరించిన ఉద్యోగులందరికీ ధన్యవాదాలు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ ఆకుల శ్రీనివాస్, వైద్యులు సురేశ్, పవిత్ర, శృతి, దవాఖాన సిబ్బంది పాల్గొన్నారు.

సిరొంచకు బస్సు ప్రారంభం

సిరొంచకు వెళ్తున్న బస్సు

కోటపల్లి, జనవరి 11 : మహారాష్ట్రలోని చంద్రాపూర్ నుంచి ఆసిఫాబాద్, మంచిర్యాల మీదుగా ఎంఎస్ ఆర్టీసీ రెండు నూతన బస్సు సర్వీస్‌లను ప్రారంభించింది. చంద్రాపూర్ నుంచి ఉదయం 7 గంటలకు ప్రారంభమై న బస్సు రాజురా, ఆసిఫాబాద్, బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్ మీదుగా సిరొంచకు మధ్యాహ్నం 12 గంటలకు చేరుకుంటుంది. అదే రోజు సిరొంచలో ఒంటి గంటకు ప్రారంభమైన బస్సు సాయంత్రం 6 గంటలకు చంద్రాపూర్‌కు చేరుకుంటుంది. మరో బస్సు చంద్రాపూర్‌లో మధ్యాహ్నం ఒంటి గంటకు ప్రారంభమై సాయంత్రం ఆరు గంటలకు సిరొంచకు చేరుకొని మరుసటి రోజు ఉదయం బస్సు ఏడు గంటలకు ప్రారంభమై అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు చంద్రాపూర్‌కు చేరుకుంటుంది. బస్సు టికెట్‌ను పెద్దలకు రూ.300, పిల్లలకు 150 గా మహారాష్ట్ర ఆర్టీసీ అధికారులు నిర్ణయించారు.

సీవోఈ విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లిరూరల్, జనవరి 11: యాదాద్రి జిల్లా జగద్గిరిగుట్టలో గురుకుల విద్యాలయాల సంస్థ మూడు రోజుల పాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీల్లో బెల్లంపల్లి సీవోఈలో 8 వ తరగతి చదువుతున్న కే భరద్వాజ్, 7వ తరగతి చదువుతున్న సీహెచ్ సంజయ్ అత్యంత ప్రతిభ చూపి గురుకులాల కార్యదర్శి డాక్టర్ ఈ.నవీన్ నికోలస్ బహుమతి అందుకున్నట్లు ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. వీరిని జాయింట్ సెక్రటరీ కుంభంపాటి శారద, అధికారిణి డీ వెంకటలక్ష్మి, ఆర్సీవో కే స్వరూపారాణి, సీవోఈ అధ్యాపకులు, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

లంబాడీతండా(డీ) బీఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక

గ్రామ కమిటీని సన్మానిస్తున్న నాయకులు రమణారెడ్డి, చంద్రయ్య

కాసిపేట, జనవరి 11 : కాసిపేట మండలంలోని లంబాడీతండా(డీ) గ్రామ పంచాయతీ బీఆర్ఎస్ గ్రామ కమిటీని సర్పంచ్ అజ్మీరా తిరుపతి అధ్యక్షతన ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి, జడ్పీటీసీ పల్లె చంద్రయ్య హాజరయ్యారు. గ్రామ అధ్యక్షుడిగా అజ్మీరా దేవీలాల్, ఉపాధ్యక్షులుగా భూక్యా తిరుపతి, బానోత్ దేశాయ్, భూమ చిన్న, ప్రధాన కార్యదర్శిగా మంగ శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శులుగా అజ్మీరా రవి, భూక్యా తిరుపతి, మేదం మధ్కూర్, ప్రచార ప్రతినిధిగా అజ్మీరా రాజేశ్, అధికార ప్రతినిధిగా అజ్మీరా తిరుపతి, కోశాధికారిగా అజ్మీరా గణేశ్, ముఖ్య సలహాదారులుగా అజ్మీరా అక్కు నాయక్, బిలావత్ భూమా నాయక్ తదితర సభ్యులను ఎన్నుకొని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ భూక్యా రమేశ్, కొండాపూర్ ఉప సర్పంచ్ కోడేటి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఐబీలో ఎంసీహెచ్ నిర్మిస్తాం

- ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

మంచిర్యాల అర్బన్, జనవరి 11 : ప్రస్తుతం కాలేజ్ రోడ్‌లో నిర్వహిస్తున్న మాతా, శిశు దవాఖానను మంచిర్యాల ఐబీ చౌరస్తాలో రహదారులు, భవనాల శాఖ అతిథి గృహ స్థలంలో నిర్మిస్తామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు అన్నారు. గురు వారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 600 పడకల దవాఖానను నిర్మించి, ఇందులో 300 పడకలు ఎంసీహెచ్‌కు, 300 పడకలు ప్రభుత్వ దవాఖానకు కేటాయించి ఫిబ్రవరిలో ఫౌండేషన్ పనులు ప్రారంభిస్తామన్నారు. కాలేజ్ రోడ్‌లోని ఎంసీహెచ్ భవనాన్ని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు ఉపయోగిస్తామన్నారు. గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా రైతులకు సాగునీటికి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. మంచిర్యాల పై ఓవర్ బ్రిడ్జిపై ప్రభుత్వం మంజూరు చేసిన నిధులకు డాంబర్ షీట్లకు రూ. 15 లక్షలు అదనంగా సొంత డబ్బులు ఇచ్చి మరమ్మతు పనులు చేయించానన్నారు. లక్షెట్టిపేటలో ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన పాఠశాల భవనం స్థానంలో నూతన భవనం నిర్మించేందుకు రూ. 6కోట్లు కేటాయించామన్నారు. రైతులందరికీ పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. మంచిర్యాల మున్సిపాలిటీకి రూ. 45 కోట్లు, నస్పూర్ మున్సిపాలిటీకి రూ. 45 కోట్లు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి రూ. 7.5 కోట్లు, హాజీపూర్ మండలానికి రూ. 7.5 కోట్లు, లక్షెట్టిపేట మండలానికి రూ. 6 కోట్లు, దండేపల్లి మండలానికి రూ. 10 కోట్లు అంఛనా వేశామని, ఈ నిధులతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థికి బహుమతి అందిస్తున్న సింగరేణి శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

సీసీసీ నస్పూర్, జనవరి 11: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి పేర్కొన్నారు. గురువారం సీసీసీనస్పూర్ నాగార్జునకాలనీలోని సింగరేణి స్టేడియంలో రేడియంట్ పాఠశాల వార్షిక క్రీడలను నిర్వహించారు. ఈ పోటీలను జీఎం ప్రారంభించారు. రేడియంట్ జెండాను ఆవిష్కరించగా, జవాన్ జెండాను, కిసాన్ జెండాలను మంచిర్యాల ట్రాఫిక్ సీఐ నరేశ్, సీసీసీ ఎస్ఐ రవికుమార్, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీడలను ప్రారంభించారు. విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, వాలీబాల్, క్రికెట్, యోగ, కరాటే, తదితర పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, మార్చ్‌ఫాస్ట్, మాస్‌డ్రిల్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్లు చెన్నూరి అఖిలా, అమన్‌ప్రసాద్, సీవీ రామన్ పాఠశాల కరస్పాండెంట్ సురేందర్‌రావు, నస్పూర్ ట్రస్మా నాయకులు మైదం రామకృష్ణ. ఊట్ల సత్యనారాయణ, పాఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సింగరేణి

శ్రీరాంపూర్‌లో 342 మంది కార్మికులకు ఉద్యోగోన్నతి

ఎస్ఎల్‌పీ ఉద్యోగోన్నతి లేఖలు అందిస్తున్న జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్, జనవరి 11 : సింగరేణి ఉద్యోగులు, కార్మికులకు ఉద్యోగోన్నతితో మరింతగా సంస్థపై బాధ్యత పెరుగుతుందని శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి పేర్కొన్నారు. గురువారం జీఎం ఆఫీస్‌లో ఉద్యోగులకు సర్వీస్ లింక్డ్ ప్రమోషన్(ఎస్ఎల్‌పీ) లేఖలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీరాంపూర్‌లో 342 మంది ఉద్యోగులకు ఉద్యోగోన్నతి లభించిందన్నారు. కార్మికులు ఉద్యోగులు ఉద్యోగోన్నతితో బాధ్యతగా పనిచేసి రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలని కోరారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఉద్యోగోన్నతి పొందిన కార్మికులకు జనవరి వేతనాల్లో పెరుగుదల ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం రఘుకుమార్, డీవైజీఎం అరవింద రావు, చిరంజీవులు, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్‌రెడ్డి, డీవైపీఎంలు రాజేశ్వర్‌రావు, రాజేశ్, దేవేందర్‌రెడ్డి, సీనియర్ పీవో కాంతారావు పాల్గొన్నారు.

ఆర్కే 6గనిపై....

శ్రీరాంపూర్ ఆర్కే 6గనిపై మేనేజర్ తిరుపతి కార్మికులకు ఎస్ఎల్పీ లేఖలు అందించారు. 41 మందికి ఎస్ఎల్‌పీ లేఖలు అందించినట్లు తెలిపారు. ఉద్యోగోన్నతి పొందిన కార్మికులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఆఫీసర్ శ్రీనివాస్, వెంటిలేషన్